జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

గురువారం | 27 | మార్చి | 2025 ◆ పేజీలు : 7

## మార్చి 28న ఆర్మీ అభ్యర్థులకు ఉచిత శిక్షణకై ఎంపిక

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 26, (ప్రజాజ్యోతి) :** మార్చి 28న ఆర్మీ రిక్రూట్మెంట్ లో రాత పరీక్షకు మరియు ఫిజికల్ టెస్టుకు ఉచిత శిక్షణ అందించేందుకు అర్హత కలిగిన అభ్యర్థులకు ఫిజికల్ & మెడికల్ టెస్ట్ నిర్వహించ పడుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువత వరకు ఉద్దేశంలో పెట్టుకొని ఉద్యోగులుగా తీర్చిదిద్దాలని సంకల్పంతో సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి స్టేడియంలో ఆర్మీ అభ్యర్థులకు ఉచిత దేహదారుఢ్య, మెడికల్, వ్రాత పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఉచిత రాత పరీక్షకు సంబంధించిన మరియు శరీర దారుఢ్యము కి సంబంధించిన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మార్చి 28న అర్హత కలిగిన అభ్యర్థులకు ఉచితంగా ఫిజికల్ టెస్ట్, మెడికల్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగం సాధించాలని, దీనికి 17 1/2 నుంచి 21 సంవత్సరాల మధ్య వయసు ఉన్న అభ్యర్థులు అర్హులని,ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు నేరుగా స్టేడియం కి వచ్చి పరీక్షలో పాల్గొనవచ్చును కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




### అసలు చాటున...

# నకిలీ నీళ్ల బాటిళ్ల అమ్మకాల జోరు

- నకిలీలు అసలు గుర్తుపట్టగా రాకుండా లేబుల్స్
- ప్రజలు దాహంతో ఉండి చూడకుండా కొనుగోలు చేస్తున్న వైనం
- ఏది అసలు ఏది నకిలీ అని తెలియని పరిస్థితి
- రద్దీ ప్రదేశాలలో, బస్ స్టాండ్ ప్రాంతాల్లో అమ్మకాల జోరు
- ప్రజల ఆరోగ్యంలతో చెలగాటం ఆడుతున్న వ్యాపారులు
- పట్టించుకోని అధికారులు

**జగిత్యాల టౌన్, మార్చి26, (ప్రజాజ్యోతి):** ఒకటి రెండు అక్షరాల తేడాతోనే అదే పేర్లతో ఉన్న నకిలీ ఉత్పత్తులను మార్కెట్లోకి విడుదల చేస్తూ అందిన కాడికి దండుకుంటున్న వ్యాపారులు. చూస్తూ వెళుతుంటే కొన్ని బ్రాండెడ్ పేర్లతో ఉన్న వస్తువులను ప్రజలు కళ్ళు మూసుకొని కొనుక్కుంటున్నారు. బ్రాండెడ్ కంపెనీ వారు ప్రమాణాలు నాణ్యత ప్రమాణాలు పాటిస్తారు అని చూడకుండా కొనుగోలు చేస్తుంటారు అందుకు తగ్గట్టుగానే ఆ కంపెనీలు ధరలు కూడా ఎక్కువగానే ఉంటాయి వీటిని ఆసరా చేసుకొని కొందరు వ్యాపారస్తులు ఒకటి రెండు అక్షరాల తేడాతోని

మిగతా 2 లో...



## కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**జగిత్యాల అర్బన్, మార్చి 25,(ప్రజాజ్యోతి):** జగిత్యాల గ్రామీణ మండలం నర్సింగాపూర్‌లో ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జాకు పాల్పడ్డ వారి నుంచి 90 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్న జిల్లా అధికారులు.జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ కబ్జాకు గురైన భూములను పరిశీలించారు. గ్రామ శివారులో 437, 251 సర్వే నంబర్లలో 90 ఎకరాల ప్రభుత్వ భూమిని ధరణిలో పేరు మార్చుకుని కబ్జాకు పాల్పడ్డారని, జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ భూమి ఆక్రమణలో ఉన్నా స్వాధీనం చేసుకుంటామని పూర్తి విచారణ జరుగుతుందని. జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు.



## అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయం అందించాలి

- అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయం అందించాలి
- విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ బ్యూరో, మార్చి 26, (ప్రజాజ్యోతి):** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసుల నమోదు, పురోగతి, బాధితులకు చెల్లించాల్సిన పరిహారం తదితర అంశాలపై జిల్లాస్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జరిగింది.షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నమోదైన అట్రాసిటీ కేసులు, పరిష్కరించిన కేసులు, బాధితులకు అందిన పరిహారం గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కేసు పూర్వాపరాలను పరిశీలించి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగే విధంగా అధికారులు చర్య తీసుకోవాలని అన్నారు. కేసుల్లో భాగంగా అవసరమైన కుల ధ్రువీకరణ పత్రం వీలైనంత త్వరగా జారీ చేయాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మానిటరింగ్ కమిటీ సభ్యులు పలు సమస్యలను

మిగతా 2 లో...

### రెవెన్యూ విధులను అధికారులు

## పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ప్రభుత్వ భూములలో ఆక్రమణల తొలగింపుకు కట్టుదిట్టమైన చర్యలు
- పురపాలక భవన పనులు నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలి
- మంథని, ముత్తారం,కాల్వ శ్రీరాంపూర్ మండలాలలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్



2 లో...

## అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయం అందించాలి

(మొదటి పేజీ తరువాయి...)

కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. చింతకుంట లోని అంబేద్కర్ భవనాన్ని విని యోగంలోకి తీసుకురావాలని, భగత్ నగర్లో కేటాయించిన స్థలానికి ప్రహరీ గోడ నిర్మించాలని సభ్యులు కోరారు. కోర్టు చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం కూడలి శుభ్రంగా ఉంచాలని కోరారు. ఈ అంశాలను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో ఎస్సీ ఎస్టీలకు ప్రాధాన్యత ఇవ్వాలని కమిటీ సభ్యులకు కోరగా ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ తెలిపారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ అట్రాసిటీ కేసుల విషయంలో త్వరిత గతిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎఫ్ఐఆర్, చార్జిషీట్, పరిష్కారం అయిన కేసులు, విచారణలో ఉన్న కేసులకు సంబంధించిన వివరాలను సంవత్సరం వారీగా వెల్లడించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేష్, డిటిడిఓ జనార్ధన్, బీఎండబ్ల్యూ పవన్ కుమార్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్ ప్రకాష్, ఏసిపి వెంకటస్వామి పాల్గొన్నారు.

## బీసీ కమిషన్ చైర్మన్ ను కలిసిన జగిత్యాల కలెక్టర్





**జగిత్యాల టౌన్, మార్చి26, ప్రజాజ్యోతి:** రాష్ట్ర బీసీ కమిషన్ బీసీ కమిషన్ చైర్మన్ జీ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్ జిల్లా పర్యటనకు రాగా, కలెక్టర్ సత్య ప్రసాద్ బుధవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. కమిషన్ చైర్మన్, సభ్యులు జగిత్యాల లో గురువారం పర్యటించనున్న నేపథ్యంలో వారు మెడికల్ కాలేజీ గెస్ట్ హౌస్ కు చేరుకోగా, కలెక్టర్ వారికి పుష్పగుచ్చం అందజేసి సాదర స్వాగతం పలికారు.

## జగిత్యాల జిల్లాలోని మాల్యాలలో గుండెపోటుతో ప్రైవేటు స్కూల్ ఉపాధ్యాయురాలు మృతి



**జగిత్యాల అర్బన్, మార్చి26, ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలోని శ్రీ వాగ్దేవి ప్రవేట్ పాఠశాలలో టీచర్ గా పనిచేస్తున్న భోగ ఉమామహేశ్వరి (అనురాధ) (43) విధి నిర్వహణలో ఉండగా గుండె పోటుతో మృతి చెందింది. స్కూల్ లో యూకేజీ పిల్లలకు మధ్యాహ్నం పాఠాలు బోధిస్తున్న సమయంలో ఒక్కసారిగా కుర్చీలో కుప్పకూలింది. వెంటనే సహచర ఉపాధ్యాయులు పాఠశాల వాహనంలో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి సి పి ఆర్ చేసిన కానీ మృతి చెందింది. ఉపాధ్యురాలు మృతి చెందడంతో పాఠశాల కరస్పాండెంట్ నరేష్ తో పాటు, తోటి ఉపాధ్యాయులు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కాగా, మృతురాలికి భర్త, కొడుకు ఉన్నారు.

# రెవెన్యూ విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలి





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 26, (ప్రజాజ్యోతి) :** రెవెన్యూ విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని, ముత్తారం, కాల్వ శ్రీరాంపూర్ మండలాలలో విస్తృతంగా పర్యటించారు. మంథని మండలం లోని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం, నిర్మాణం అవుతున్న నూతన పురపాలక భవన పనులను, ముత్తారం మండలం ధర్యాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలను, వసతి గృహం, అక్కడ ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. మందని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్షిస్తూ, జాతీయ రహదారి 163 జీ క్రింద ముత్తారం మండలం లక్కారం గ్రామంలో సేకరించిన భూములలో ఉన్న నిర్మాణాలకు సంబంధించిన నగదు నిర్వాసితులకు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బోరు బావులు, చెట్లు, ఇతర నిర్మాణాలకు పరిహార నిధులు ప్రతిపాదనలను సంబంధిత అధికారులు వెంటనే జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ కు పంపి త్వరగా మంజూరు అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. డివిజన్ పరిధిలో భూ శుద్ధీకరణ సమయంలో జరిగిన తప్పుల సరి చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు సర్వే రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చెరువుల ఎఫ్టిఎల్ బఫర్ జోన్ పరిధి నిర్ధారించాలని కలెక్టర్ ఆదేశించారు. చెరువు భూములలో ఆక్రమణలు ఎక్కడైనా జరిగితే వెంటనే రికవరీ చేయాలని అన్నారు. ప్రభుత్వ భూముల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూములకు వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మంథని పట్టణంలో నిర్మాణం అవుతున్న నూతన పురపాలక భవనం పనులు నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయానికి వచ్చే రోడ్డు అభివృద్ధి పనులను చేపట్టాలని, రోడ్డుకు ఇరువైపులా గ్రీనరీ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ధర్యాపూర్ ఆదర్శ పాఠశాల వసతి గృహాన్ని కలెక్టర్ సందర్శించి పిల్లల డార్మెంటరీ, భోజనశాల, వంట గది పరిశీలించారు. పిల్లలకు అందుతున్న భోజనం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆదర్శ పాఠశాలలో ఏర్పాటుచేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ముత్తారం మండల తహ సిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ భూ సేకరణ పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, ఆన్లైన్ దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కాల్వ శ్రీరాంపూర్ మండల హెడ్ క్వార్టర్ లో ఉన్న ప్రభుత్వ భూములను సందర్శించారు, ప్రభుత్వ భూములు ఎక్కడైనా కబ్జాకు గురైతే వెంటనే విడిపించాలని, కబ్జాదారుల చెర నుంచి భూమి తొలగించి ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకునే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తహసిల్దార్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, మంథని తహసిల్దార్ గిరి, ముత్తారం ఎంపీడీవో సురేష్, ఎంపీఓ గోవర్ధన్, కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జగదీశ్వర్ రావు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అసలు చాటున నకిలీ నీళ్ల బాటిళ్ళ అమ్మకాల జోరు..

(మొదటి పేజీ తరువాయి...)

బ్రాండ్ల పేర్లను నీళ్ల బాటిలపై అతికిస్తూ వ్యాపారం చేసుకుంటున్నారు. వాటిలో నాణ్యత ప్రమాణాలను గాలికి వదిలి వారి వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా అన్నట్లుగా పెంపొందించుకుంటున్నారు. బ్రాండెడ్ కంపెనీ వారు నాణ్యతలలో ఎలాంటి తేడా రాకుండా జాగ్రత్త పడుతుంటారు. అందుకే వినియోగదారులు, ప్రజలు తమకు ఇష్టమైన బ్రాండ్ కంపెనీలవి కనిపిస్తే ఆలోచించకుండా కొనుగోలు చేస్తుంటారు. తినే వస్తువులలోనే కాకుండా వ్యాపారస్తులు వేసవి కాలాన్ని ఆసరా చేసుకొని వాటర్ బాటిళ్ల మీద వివిధ రకాల పేర్లతో వాటిని అమ్ముతున్నారు బ్రాండెడ్ పేర్లను కొద్దిగా మార్పు ఉంచుతూ వాటిని అమ్మకాలు చేస్తున్నారు. దేన్నైనా ఒక్కసారి వాడినప్పుడు బాగుంటే తర్వాత నుంచి ఆ కంపెనీ ఉత్పత్తులే కొనుక్కుంటారు ప్రజలు.




కాబట్టి బ్రాండ్ ఇమేజ్ అన్నది వినియోగదారుల కొనుగోలు అమ్మకాల్లో కీలకం. ఈ కారణంతోనే ప్రతి కంపెనీ తమ ప్యాకింగ్లను వాటి మీద కనిపించే పేర్లను ఇతర సంస్థలకు భిన్నంగా చూడగానే వినియోగదారులు గుర్తించేలా తయారు చేస్తుంటాయి అందుకే చదువు రాని వాళ్ళు కూడా ప్యాకింగ్ చూడగానే అది ఫలానా బ్రాండ్ ది అని గుర్తుపట్టేసి కొనేస్తుంటారు. అదే ఇప్పుడు నకిలీ ఉత్పత్తులు తయారు చేసే అమ్మే వాళ్ళకి మంచి అవకాశం గా మారింది.

### మక్కికి మక్కి పేర్లతో ఒక అక్షరం తేడాతో అచ్చు గుద్దుతూ జోరుగా అమ్మకాలు

చాలామందికి స్పెల్లింగ్ తెలిసే ఉంటుంది కానీ ఒకటి రెండు అక్షరాల తేడాతో అచ్చం బ్రాండెడ్ వస్తువు లాగా ప్యాకింగ్ తో ఏర్పరచుతూ అమ్ముతున్నారు వాటిని పట్టుకొని చూస్తే కానీ నకిలీలు అని గుర్తించడం చాలా కష్టమే.. అలాగే బిసిలరి, బైల్సరి, కిన్లీ, కెన్లీ, అని ఒకేలా పలికే అక్షరాలని పేర్లలో చేర్చి అమ్ముతున్నారు. నకిలీ ఉత్పత్తి దారులు పైన ఫోటోలో కనిపించేవన్నీ అవే నకిలీల అమ్మకాలు పని కట్టుకొని చెప్తే కానీ ఆ పేర్లలో మార్పులు ఉన్నాయో లేవో అని గుర్తించలేరు గుర్తించే పరిస్థితిలో లేక పోవడమే ఈ తరహా నకిలీ ఉత్పత్తుల ప్రత్యేకత. ఈ ప్యాకింగ్లు కూడా అసలు బ్రాండ్ కి ప్రింట్ తీసినట్టు ఉంటుంది. చదువు వచ్చిన వారే వీటిని గుర్తించలేకుండా ఉంటే, చదువు రాని వారి సంగతి ఇక చెప్పనక్కర్లేదు. ఇది ఒకటే కాదు ఆహార పదార్థాలు మందులు ఔషధాలు ఇలా ఎన్నో ఉన్నాయి కాబట్టి వినియోగదారులు తమ తమ వస్తువులను కొనుగోలు చేసేటప్పుడు వాటిని వాటిని చూసుకొని కొనుక్కోండి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించండి.

# ప్రజలంతా సేంద్రియ ఆహారాన్ని అలవాటు చేసుకోవాలి

- కొత్తపల్లిలో రైతు వారదిని ప్రారంభించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి





**కరీంనగర్ బ్యూరో, మార్చి 26, (ప్రజాజ్యోతి):** సేంద్రియ ఎరువులతో పండించిన పంటలు ఆరోగ్యంతో పాటు పోషకాలను అందిస్తాయని కాంగ్రెస్ నాయకులు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కొత్తపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన రైతు వారది కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.దేశ విదేశాల్లోని ప్రజలందరూ ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కోరుకుంటున్నారని చెప్పారు. సేంద్రియ ఎరువుల ద్వారా పండించిన పలు పంటలను వినియోగించాలని సూచించారు.రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు సైతం సేంద్రియ ఆహారానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ... సేంద్రియ ఆహారం పట్ల విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని చెప్పారు. సేంద్రీయ ఎరువులను పండించే రైతుల్లో విశ్వాసం నింపుతున్నారని చెప్పారు.ప్రజలందరూ సేంద్రియ ఆహారాన్ని అలవాటుగా చేసుకోవాలన్నారు. ముఖ్యంగా మిల్లెట్స్ చాలా క్రేజ్ ఉందని ఈ మిల్లెట్స్ ద్వారా చాలా మందికి రోగ నిరోధక శక్తి పెంపొందించడమే కాకుండా ఆయుష్షను సైతం ప్రభావితం చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్టాల్ నిర్వాహకులు మధు, ప్రముఖ సామాజిక కార్యకర్త నాగి శేఖర్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తాండ్ర విట్టల్ 82వ పుట్టినరోజుకు హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన ప్రముఖులు



**ముస్తాబాద్ మార్చి 26(ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ లో జే ఎన్ టి యూ యూనివర్సిటీ రిటైర్డ్ ఫైనాన్స్ ఆఫీసర్ తాండ్ర విట్టల్ 82 పుట్టినరోజు వేడుకలు తమ వ్యవసాయ క్షేత్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ శంకర్,డాక్టర్ రాజారాం,కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, నాయకులు శీలం స్వామి,అన్నం శ్రీధర్ రెడ్డి,యండి. జహంగీర్,ఆరుట్ల తిరుపతి రెడ్డి,ఎల్లా రెడ్డి,రాజు,వంగూరి దిలీప్,మహేందర్ రెడ్డి,తదితరులు.

## ఇటుక బట్టీల నిర్వహణలో నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలి

- పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి ), మార్చి 26:** ఇటుక బట్టీల నిర్వహణలో నిబంధనలు పూజా తప్పకుండా పాటించాలని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య అన్నారు.బుధవారం పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య పెద్దపల్లి పట్టణంలోని అమర్ చంద్ కళ్యాణ మండపంలో ఇట్టుక బట్టిల ఓనర్లతో అవగాహన సమావేశం నిర్వహించారు. పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇటుక బట్టీల ఓనర్లతో సంబంధిత శాఖ అధికారులు అవగాహన సమావేశాన్ని నిర్వ హించి ప్రభుత్వ నిబంధనలు, ఉత్తర్వులు, ఇటుక బట్టీల నిర్వహణలో పాటిం చాల్సిన విధి విధానాలపై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి డివిజన్ లో ఉన్న ఇటుక బట్టీల ఓనర్లు ప్రభుత్వ నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా పరిశ్రమల అధికారి మైనింగ్ శాఖ ఉప సంచాలకులు, లేబర్ అధికారి, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద యూత్ క్లబ్ అధ్యక్షుడిగా కస్తూరి



**చొప్పదండి, మార్చి 26 ( ప్రజా జ్యోతి ):** చొప్పదండి వివేకానంద యూత్ క్లబ్ గౌరవ అద్యక్షులు వొడ్నాల శ్రీనివాస్ ఆద్వర్యంలో బుధవారం నూతన కమిటి ఎన్నికలు నిర్వహించారు.కాలపరిమితి రెండు సంవత్సరాలు పూర్తికాగా నూతన కమిటిని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా కస్తూరి వెంకటేశం,ప్రధాన కార్యదర్శి గా ఐట్ల మల్లేశం,కోశాధికారి గాసిరిపురం తిరుపతి ఎంపికయ్యారు. స్టీరింగ్ కమిటి సభ్యులుగావొడ్నాల తిరుపతి,తాటిపెల్లి అంజయ్య,తెలుకుంట సత్యనారాయణ,గోవులకొండ అంజనేయులు,దూస రాము గోవులకొండ ప్రదీప్ ఎన్నికయ్యారు.

## తారు పల్లి గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరానికి భారీ స్పందన

- వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మార్చి 26:** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని తారు పల్లి గ్రామంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది చుట్టు ప్రక్కల గ్రామాల రైతులు వారి పశువులకు వైద్యం చేయించుకున్నారు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు రైతుల అభినందించారు ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ సురేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వీణ సదయ్య కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు సోన్నాయి టెంకంశివరామకృష్ణ వైస్ చైర్మన్ రాజమల్లు సెక్రెటరీ ప్రేమ్ కుమార్ ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు పోచాల సదానందం గౌడ్ మాజీ ఎంపీటీసీ మొగిలి సదయ్య మాజీ సర్పంచులు ఓరుగంటి కొమురయ్య మాదాసి సతీష్ రైతులు పాల్గొన్నారు.

## నవోదయలో సీటు సాధించిన సాయి ప్రగతి విద్యార్థి విక్రమాదిత్య



**రామగిరి, మార్చి 26 (ప్రజాజ్యోతి) :** జవహర్ నవోదయ విద్యాలయ 6వ తరగతి ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన సాయి ప్రగతి విద్యానికేతన్ (ఎస్పీవి కిడ్స్ కాన్వెంట్ ) విద్యార్థి విక్రమాదిత్య కు పాఠశాల యాజమాన్యం ఘనంగా అభినందనలు తెలిపింది. మచ్చుపేట గ్రామానికి చెందిన ఈర్ల భాగ్యలక్ష్మి – సతీష్ కుమార్ ల పెద్ద కుమారుడు విక్రమాదిత్య పాఠశాల ఉపాధ్యాయుల మార్గదర్శకంలో తన ప్రతిభను చాటుకొని నవోదయ లో సీటు సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ విక్రమాదిత్యను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి సహా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విక్రమాదిత్య భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని పాఠశాల యాజమాన్యం ఆకాంక్షించింది.

## మృతుల కుటుంబాలకు అండగా వీహెచ్ ఆర్ ఫౌండేషన్

- రూ.20వేల ఆర్థిక సాయం



**గోదావరిఖని , మార్చి 26 (ప్రజా జ్యోతి) :** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు వి హెచ్ ఆర్ ఫౌండేషన్ అండగా నిలిచింది.ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు వచ్చింది.అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామస్తులు బండి ప్రసాద్ గౌడ్,మేరుగు కుమార్ గౌడ్ ఇద్దరు ఇటీవలె రోడ్డు ప్రమాదంలో మరణించారు.ఇంటి పెద్దను కోల్పోయిన ఆ రెండు కుటుంబాలను వీహెచ్ ఆర్ ఫౌండేషన్ పరామర్శించింది.విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డికి విషయం తెలుపగా వెంటనే స్పందించారు.వారి కుటుంబాలకు ఆర్థిక సాయం అందించడానికి ముందుకు వచ్చారు.కాగా బుధవారం అంతర్గాం మండల మాజీ జడ్పిటిసి ఆముల నారాయణ రెండు కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పెద్దంపేట్ మాజీ సర్పంచ్ మేరుగు గురువయ్య,బి ఆర్ ఎస్ నాయకులు మధుకర్ రెడ్డి,ఫౌండేషన్ సభ్యులు కోడిపుంజుల గురువేష్ పాల్గొన్నారు.

## జిడీకే 2అండ్2ఏ ఇంక్లైన్ ను సందర్శించిన డిడియంఎస్



**గోదావరిఖని , మార్చి 26 (ప్రజా జ్యోతి ):** సింగరేణి అర్జీ వన్ జిడీకే 2అండ్ 2ఏ ఇంక్లైన్ ను డిడియంఎస్ బి.వెంకన్న సందర్శించారు.బుధవారం ఆయన గనిలోని పని స్థలాలను తనిఖీ చేశారు.గనిలోని ఎస్ఎస్ 13/2 ప్యానెల్ ను సందర్శించారు.అక్కడ ఉన్న పని స్థలంలో పైకప్పు,సైడ్ వాల్ ను ఎప్పటికప్పుడు పరిశీలించాలని,భద్రతతో కూడిన రక్షణ చర్యలను చేపట్టాలని అధికారులు,సూపర్ వైజర్ లకు సూచించారు.ఇటీవలే డబ్ల్యూ సి ఎల్, సిఐఎల్ లో రూఫ్ అండ్ సైడ్ ఫాల్ ప్రమాదాలు సంభవించాయని గుర్తు చేశారు.అలాంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా భూగర్భ గనుల్లో పైకప్పు పడిపోవడం అండ్ సైడ్ ఫాల్ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.రక్షణతో కూడిన ఉత్పత్తి చేయాలనీ తెలిపారు. అనంతరం జిడీకే 2అండ్2ఏ గనికి సంబంధిత సర్వే రికార్డులను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణ అధికారి,బి.సాయి ప్రసాద్, ఏజెంట్ కె.చంద్ర శేఖర్,సాట్యుటరి గని మేనేజర్ డి.రమేష్ బాబు,గని మేనేజర్ఎస్ కె.అల్లావుద్దీన్,సెప్టి ఆఫీసర్ డి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# గణితం పరీక్షకు 99.89% మంది విద్యార్థులు హాజరు

- జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి 26:** జిల్లాలో నేడు జరిగిన గణిత పరీక్షకు 99.89% మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గణితం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని,ఎక్కడ ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేద ని అన్నారు. 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 16 సెంటర్లను, జిల్లా లెవెల్ అబ్జర్వ ర్ 7 పరీక్ష కేంద్రాలు, అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం 2 సెంటర్లను, జిల్లా విద్యాశాఖ అధికారి 4 పరీక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు. ఆంగ్ల పరీక్షకు 7393 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 7385 మంది విద్యార్థులు హాజరయ్యారని, మొత్తం 99.98% హాజరు శాతం ఉంద ని, పరీక్షలు సజావుగా జరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నేడు గట్టు మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం

**చొప్పదండి ,మార్చి 26 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం కాట్నపల్లి, మల్లన్న పల్లి, కొలిమి కుంట శివారులో గల శ్రీ గట్టు మల్లికార్జున స్వామి దేవస్థానంలో గురువారం స్వామి కళ్యాణోత్సవం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9 గంటలకు స్వామివారి కళ్యాణం, ప్రత్యేక అగ్ని గుండాల మహోత్సవం, ఒగ్గు పూజార్లచే పూజా కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఉంటుందని, భక్తులు శ్రీ గట్టు మల్లికార్జున స్వామి భ్రమరాంబికా దేవి కల్యాణోత్సవాన్ని చూసి తరించాలని కోరారు.

# జర్నలిస్టుల ఇళ్ల సమస్య కోసం ఎంత దూరమైనా వెళ్తాం



**హుజురాబాద్, మార్చి 26, ప్రజా జ్యోతి :** హుజురాబాద్ జర్నలిస్టుల ప్రధాన సమస్య అయిన ఇళ్ల సమస్య పరిష్కారం కోసం ఎంత దూరమైనా వెళ్తామని హుజురాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కాయిత రాములు, కామని రవీందర్ లు అన్నారు. బుధవారం హుజరాబాద్ లోని సాయి రూప గార్డెన్ లో ఏర్పాటు చేసిన హుజురాబాద్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత 20 సంవత్సరాలుగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని గత ప్రభుత్వంలో ఇళ్ల పట్టాలు పొందామని, వాటిలో నిర్మాణం కూడా పూర్తి చేసామన్నారు. కాంగ్రెస్ నాయకుడు కావాలని కక్షపూరితంగా నివేషన స్థలాలపై కేసు వేశారని అన్నారు. నివేషన స్థలాల కోసం పలుమార్లు కాంగ్రెస్ ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులకు విన్నవిం చుకున్నామని, చివరిగా ముఖ్యమంత్రిని కలిసి తమ ఆవేదన తెలియ జేస్తామన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నీవేషన స్థలాలపై ఉన్న సమస్యలను పరిష్కరించే వరకు పోరాడుతామన్నారు. నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ తో మరో మారు సంప్రదింపులు చేస్తామని, సానుకూలంగా స్పందించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కమిటీని కళారవళి అసోషియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కోరం సుధాకర్ రెడ్డి, కే సి రెడ్డి నరసింహారెడ్డి, మక్సుద్, భరణి కుమార్, పిల్లల సతీష్, వేల్పుల సునీల్, ముషకే శ్రీనివాస్, కేదాసి శ్రీధర్, కుమార్, పబ్బ తిరుపతి,మహేష్, సత్యరాజ్, పోతరాజు సంపత్, కుడికా ల సాయి, కే శ బోయిన స్వామి, సమ్మెట సతీష్, బొడ్డు శ్రీనివాస్, తాటిపాముల దేవేందర్, అజీమ్,బాబు, రాజు,కళారవళి అసోసియేషన్ నాయకులు విష్ణుదాస్ గోపాలరావు, వంగల హనుమంత్, పుల్లూరి ప్రభాకర్ రావు, కన్నన్ దూరే రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ
- సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు
- ఎండల తీవ్రత దృష్ట్యా తీసుకోవాల్సిన చర్యలు, సీజనల్ వ్యాధులు నియంత్రణ ప్రణాళికపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన అదనపు కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), మార్చి 26:** ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ దిశగా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎండల తీవ్రత దృష్ట్యా చేసుకోవాల్సిన చర్యలు, సీజనల్ వ్యాధులు నియంత్రణ ప్రణాళికపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ, రాష్ట్రం లోనే అత్యధికంగా ఉష్ణోగ్రతల నమోదు జిల్లాలలో పెద్దపల్లి మూడవ స్థానంలో ఉందని , ప్రజలు వడ గాల్పుల బారిన పడకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఎండ తీవ్రత వల్ల శరీరంలో నేటి శాతం తక్కువైతే ప్రజలకు వడ దెబ్బ తగిలే అవకాశం అధికంగా ఉంటుందని, మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లకుండా ఉండడం ఉత్తమమని అదనపు కలెక్టర్ తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పనుల పని వేళలు మార్చాలని అన్నారు.ఆశా కార్యకర్తల నుంచి జిల్లా అధికారుల వరకు ప్రతి ఒక్కరి వద్ద అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. జిల్లాలో జరిగే వివిధ పంట కొనుగోలు నేపథ్యంలో రైతులకు, హమాలీ కూలీలకు, అక్కడి సిబ్బందికి వడదెబ్బ తగలకుండా ఏర్పాట్లు ఉండాలని, అవసరమైన టెంట్, త్రాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకేట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. నీటి పారుదల శాఖ, పంచాయతీ, వివిధ శాఖల కింద జరిగే పనులు దగ్గర కార్మికులకు వడదెబ్బ తగలకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని అన్నారు. జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో చల్లివేంద్రం ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. వేసవి కాలంలో వడగాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. వడ గాల్పుల వల్ల వచ్చే ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల ను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. వేసవి కాలంలో ప్రతి రోజు నీరు త్రాగడం, గొడుగు తీసుకుని బయటికి రావడం, వేడి గాల్పులు వచ్చే సమయంలో ఇంట్లో ఉండటం వంటి వివిధ అంశాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు.రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు అధికంగా ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో తీసుకోవాలని అదనపు సూచించారు. గతంలో అధికంగా ఫీవర్ కేసులు నమోదైన ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. నీరు నిల్వ ఉండకుండా గుంతలు పూడ్చివేత కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. దోమలు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని, ప్రతి ఇంటిలో పాత కూలర్లు టైర్ల లో నీటి నిల్వలను తీసి వేయాలని అన్నారు. గ్రామాలలో రెగ్యులర్ ఫాగ్గింగ్ నిర్వహించేలా ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# ఏప్రిల్ 5 లోపు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద మైనారిటీ నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలి

- జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జే. రంగారెడ్డి

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మార్చి 26 :** ఏప్రిల్ 5 లోపు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద మైనారిటీ నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జే. రంగారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మైనారిటీస్ (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బౌద్ద్, జైన్ , పార్శి) చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం కుల ధ్రువీకరణ పత్రం ఫోటో ,స్టడీ సర్టిఫికెట్, మొబైల్ నెంబర్, రవాణా రంగ పథకాల కోసం శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాల కోసం పట్టాదార్ పాస్ పుస్తకం, దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, హనీ కలిగించే సమూహ ధృవీకరణ పత్రాలతో ఆన్ లైన్ నందు దరఖాస్తుల సమర్పించాలని అన్నారు.వ్యవసాయేతర పథకాలకు 21 నుంచి 55 సంవత్సరాల వయసు గల వారు, వ్యవసాయ అనుబంధ పథకాలకు 21 నుంచి 60 సంవత్సరాల వయసు గల వారు అర్హులని, మీరు ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాల్లో లక్షా 50 వేల రూపాయల, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల రూపాయల లోపు ఉండాలని అన్నారు. గత 5 సంవత్సరాలుగా మైనారిటీ కార్పోరేషన్ /ప్రభుత్వం నుంచి సబ్సిడీ పొందిన వ్యక్తులు, కుటుంబ సభ్యులు ఈ పథకానికి అనర్హులని తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకం కింద మైనారిటీ నిరుద్యోగులను స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళిక ఆమోదించిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల నిరుద్యోగ మైనారిటీ యువత ఆన్ లైన్ పోర్టల్ https://tgobmmsnew.cgg.gov.in వెబ్సైట్ నందు ఏప్రిల్ 5లోగా దరఖాస్తు చేసుకోవాలని , మరిన్ని వివరాలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు గల మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సజావుగా ధాన్యం కొనుగోలు జరిగేలా పటిష్ట కార్యాచరణ రూపొందించాలి

- అదనపు కలెక్టర్ డి.వేణు
- కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన
- ధాన్యం రవాణా కు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేయాలి
- ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన అదనపు కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి 26:** యాసంగి మార్కెటింగ్ సీజన్ జిల్లాలో సజావుగా ధాన్యం కొనుగోలు జరిగేలా పటిష్ట కార్యాచరణ రూపొందించాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అదనపు కలెక్టర్ డి.వేణు ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోళ్ళు ప్రారంభించేందుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక సదుపాయాలు ఉండేటట్లుగా చూసుకోవాలని అన్నారు. నిర్దేశిత నాణ్యత ప్రమాణాలకు లోబడి కొనుగోళ్ళు నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం సరఫరా చేయాలని, ఎట్టి పరిస్థితులలో కేటాయించని రైస్ మిల్లులకు ధాన్యం సరఫరా చేయరాదని అలా చేసిన యెడల వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటి కప్పుడు ఆన్ లైన్ ఓపిఎంఎస్ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఓపిఎంఎస్ ట్యాబ్ లను సీజన్ ప్రారంభం ముందే చెక్ చేసుకొని ఉంచుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వచ్చే ధాన్యం అంచనా ప్రకారం అవసరమైన వెయింగ్ యంత్రాలు,తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్, గన్ని సంచులు మొదలైన మౌలిక వసతులు ఉండేలా చూడాలని అన్నారు.వేయింగ్ యంత్రాలను తేమ యంత్రాల పని తీరు చెక్ చేసి సర్టిఫై చేయాలని అన్నారు. త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. వేసవి దృష్ట్యా త్రాగునీటి సరఫరా ప్రత్యేక దృష్టి సారించాలని, చల్లని త్రాగు నీరు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకేట్లు పెట్టుకోవాలని అన్నారు. వడదెబ్బ తగిలితే వారికి ప్రాథమిక చికిత్స అందించే ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టెంట్ల ను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, జిల్లా మేనేజర్ పౌర సరఫరాలు శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ జి.నిరంజన్ కలిసి మెమోరాండం సమర్పించిన జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం నాయకులు



**జగిత్యాల, మార్చి26, ప్రజాజ్యోతి:** తెలంగాణలోని బడుగు బలహీన వర్గాల ప్రజలు 76 సంవత్సరాలుగా వెనకబడి ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు చట్టసభల్లో 42% రిజర్వేషన్లను కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు ఇస్తున్న పథకాలు కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల వారికి ఎస్సీ, ఎస్టీ మైనార్టీల వారితో పోల్చుకుంటే 76 సంవత్సరాల నుండి అన్యాయం జరుగుతున్నది అన్నారు ప్రధానంగా గత 10 సంవత్సరాల కాలంలో బిసి -ఎంబిసి కార్పొరేషన్ లో ఏర్పాటు చేసినప్పటికీ అమలు విషయానికి వస్తే చాలా అన్యాయం జరుగుతున్నది బిసి-ఎంబిసి లను బాగుపరుస్తామని చెప్పిన గత ప్రభుత్వం ఎలాంటి సబ్సిడీ రుణాలు ఇవ్వక పోగా, తెలంగాణ రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాలకు చెందిన కుల వృత్తుల వారు నానా ఇబ్బందులకు గురి అయినారు. బీసీల బతుకులు దుర్భరంగా మారాయి. కులవృత్తులకు ఆదరణ కరువైనది. ఇప్పటికైనా మేము ప్రతిపాదిస్తున్న ఈ క్రింది అంశాలను పరిగణలోనికి తీసుకొని వాటి అమలుకు తగు చట్ట పరిధిలో చర్యలు చేపట్టుటకు ఆదేశించగలరని మా యొక్క అభ్యర్థన.

1.తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కల్పించిన 42 శాతం రిజర్వేషన్లను చట్టబద్ధత చేయాలి.

2.రాష్ట్రంలోని కులవృత్తుల వారికి బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీతో కూడిన రుణాలు ఇవ్వాలి. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో 42% రిజర్వేషన్ కల్పించాలి. 3.తెలంగాణ రాష్ట్రం మాదిరిగానే దేశంలో జనగణనతో పాటు కుల గణన చేపట్టి చట్టబద్ధత కల్పించాలి.

4.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 58 శాతం బీసీలను మేమెంతో మాకంత వాటా అనే నినాదం అమలు చేయాలి.

5. తెలంగాణ రాష్ట్రంలో ఖాళీ ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి.

6.తెలంగాణ రాష్ట్రంలో 14 జిల్లాల్లోని 72 మండలాల్లో కురిసిన అకాల వర్షానికి రైతులకు ఎకరానికి 25 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలి. 7.కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి.రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుంటి గంగారాం, బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య, బిసి నాయకులు పాల్గొన్నారు.

## బీర్పూర్ కెజిబివి పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా అధికారి రాము



**జగిత్యాల రూరల్, మార్చి 26, ప్రజాజ్యోతి :** జగిత్యాల జిల్లాలోని బీర్పూర్ మండలంలోని కెజిబివి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము మారుమూల మండలం కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు మార్గదర్శనం చేస్తూ విద్యార్థులు తప్పనిసరిగా అన్ని సబ్జెక్టులలో ఫలితాలు సాధించాలని, ఉపాధ్యాయులు బోధించిన ప్రకారం ఇష్టంగా చదువాలని, ఆరోగ్య సూత్రాలు పాటించాలని, రాబోయే పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు. ఉపాధ్యాయులకు సూచనలు చేస్తూ మీరు శిక్షణ పొందిన బోధన పద్ధతులను ఉపయోగించి టిఎల్ఎం వాడుతూ విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించేలా తగు కృషి చేయాలని ఆదేశించారు.అనంతరం విద్యార్థులకు అందించే భోజన నాణ్యతను, వంట గది సరుకులను పరిశీలించి తగు సలహాలు సూచనలు ఇచ్చారు.

## రాజ్యాధికార సాధనే లక్ష్యంగా యాదవులందరం ముందుకు సాగుదాం



**మెట్ పల్లి ప్రతినిధి, మార్చ్ 26, ప్రజాజ్యోతి :** రాజ్యాధికార సాధనే లక్ష్యంగా యాదవులందరం కలిసి కట్టుగా ముందుకు సాగుదామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు. మెట్ పల్లి మండలం రాజేశ్వర్ రావ్ పేటలో గ్రామ యాదవ సంఘ సమావేశాన్ని నిర్వహించి సభ్యత్వాలతో సంఘ బలోపేతం, యాదవుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన తదితర విషయాలు చర్చించారు అనంతరం రాజేశ్వర్ రావ్ పేట గ్రామ యాదవ సంఘ సభ్యులు మొత్తం 27 మంది యాదవులు సభ్యత్వం తీసుకోగ వారికి జిల్లా కార్యవర్గ సభ్యుడు తొట్ల చిన్నయ్య యాదవ్ ఇంచార్జీలు తిప్పణవేణి రవి యాదవ్ , అంకం శంకర్ యాదవ్ , గుండెల నాగేష్ యాదవ్, పంతంగి రాజేందర్ యాదవ్ లతో కలిసి సభ్యత్వ రసీదులను అందించిన జిల్లా అధ్యక్షుడు మల్లేష్ యాదవ్.. ఈకార్యక్రమంలో యాదవ సంఘ సభ్యులు ఎర్రగొల్ల బాలరాజ్ యాదవ్, ఎర్రగొల్ల మల్లేష్ యాదవ్, పెండేల చిన్న శ్రీను యాదవ్, దానవేణి మహేష్ యాదవ్, ప్రకాష్ యాదవ్, రమేష్ యాదవ్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

## నారాయణ పాఠశాలలో అమ్మానాన్నలకు వందనం కార్యక్రమం





**జగిత్యాల మార్చి 26 ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని అరవింద్ నగర్ లో గల నారాయణ పాఠశాలలో అమ్మ నాన్నలకు వందనం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నారాయణ విద్యాసంస్థల జీఎం గోపాల్ రెడ్డి కరీంనగర్ జోన్ ఏజీఎం చైతన్య రావు , ఆర్ఐ సత్యం రావు ప్రత్యేక అతిధులుగా విచ్చేశారు. ప్రిన్సిపల్ ప్రకాష్ మాట్లాడుతూ సమాజంలో విద్యార్థుల భవిష్యత్తుకు గురువులతో పాటు తల్లిదండ్రుల బాధ్యతను గుర్తుకు చేస్తూ ఈ రోజుల్లో సమాజంలో ఉమ్మడి కుటుంబం యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ ఈ కార్యక్రమానికి వచ్చిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో భాగంగా తల్లిదండ్రులు తమ ఆనందోత్సాహాలను వ్యక్త పరిచారు. కార్యక్రమం లో అకాడమీక్ డీన్ మనోజ్ , ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఆధార్ కేంద్రం లేక ప్రజలు తీవ్ర అవస్థలు

- ఏ అవసరానికైనా మైళ్ళ దూరం వెళ్లాల్సిందేనా
- పట్టింపు కానపరచని అధికార యంత్రగం

**రామగిరి, మార్చి 26 (ప్రజాజ్యోతి):** రామగిరి మండలంకీ సంబంధించి ఆధార్ నమోదు కేంద్రం లేకపోవడంతో పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక చిరునామా మార్పులకు, బయోమెట్రిక్ నవీకరణ, నూతన నమోదు కోసం, ప్రజలు ఇటు మంథని, అటు పెద్దపల్లి కీ మైళ్ల దూరం ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, గ్రామీణ ప్రాంత ప్రజలు మండల కేంద్రంలో ఆధార్ నమోదు కేంద్రం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ సేవలు, పింఛన్లు, రేషన్ కార్డులు, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు వంటి అనేక అత్యవసర కార్యకలాపాలు ఆధార్ ఆధారంగా కొనసాగుతున్నప్పటికీ, సమీప ప్రాంతంలో కేంద్రం లేకపోవడంతో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో ఆధార్ సేవలు అందక ప్రభుత్వ ప్రయోజనాలను పొందలేకపోతున్నామని వాపోతున్నారు. మండల ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యపై దృష్టి సారించి ప్రభుత్వా ఉన్నతాదికారులు ఆధార్ కేంద్రాన్ని మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల అవస్థలను దృష్టిలో పెట్టుకుని అధికార యంత్రాంగం వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**పోలు హరీష్ (వ్యాపారి), గ్రామం : రత్నపూర్**



ఆధార్ ఆధారంగా ఎన్నో సేవలు అందు తున్నాయి. కానీ, మా మండల కేంద్రంలో ఆధార్ నమోదు కేంద్రం లేకపోవడంతో చిన్నచిన్న మార్పుల కోసం కూడా మైళ్ల దూరం వెళ్లాల్సి వస్తోంది. ప్రభుత్వం ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలి.

**పోలు అభినవ్ (విద్యార్థి), గ్రామం : రాజాపూర్**



స్కాలర్ షిప్ లకు ఆధార్ తప్పనిసరి. కానీ ఆధార్ నవీకరణ కోసం అనేక రోజులు పడు తోంది. సమీపంలోనే ఒక కేంద్రం ఉంటే విద్యార్థులకు, ఉద్యోగార్థులకు ఎంతో సౌలభ్యం కలుగుతుంది.

**ఆరెల్లి హరీష్ (పెన్షన్ దారుడు ), గ్రామం : లద్నాపూర్**

పెన్షన్ పొందేందుకు ఆధార్ అనుసంధానం అవసరం. కానీ, చిన్న వివరణ మార్పు కోసమే గంటల తరబడి క్యూలో నిలబడాలి. స్థానిక ఆధార్ కేంద్రం ఉంటే మాకు ఎంతో మేలు జరుగుతుంది.



# చెర్లబుత్కూర్ లో జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమం




**కరీంనగర్ రూరల్,మార్చి 26,ప్రజాజ్యోతి:** కరీంనగర్ రూరల్ మండలం చెర్లబుత్కూర్ గ్రామంలో బుధవారం జై బాపు,జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ హాజరయ్యారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రా హోం శాఖా హోదాలో అమిత్ షా అంబేద్కర్ అవమానపరిచేలా చేసిన వాఖ్యలకు నిరసనగా.. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి ఏప్రిల్ 2వ తేదీ నుండి 10వ తేదీ వరకు "జై బాపు,బై భీమ్,జై సంవిధాన్" ప్రజా చైతన్య యాత్ర చేపట్టాలని, ఆ కార్యక్రమంలో.. ప్రతీ కార్యకర్త పాల్గొని ప్రతి గడపకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన, చేస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలియజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసంపెల్లి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి, కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు కాం రెడ్డి రాం రెడ్డి,కరీంనగర్ రూరల్ మండల గ్రామాల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ బోనాలు



**చిగురుమామిడి,మార్చి26( ప్రజా జ్యోతి ):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని బండారి పల్లె గ్రామంలో పోచమ్మ బోనాలు బుధవారం ఘనంగా నిర్వహించారు డప్పు చప్పులతో మహిళలు తలపై బోనాలను మోస్తూ ఊరేగింపుగా గ్రామ వాసులుప్రతి సంవత్సరానికి ఒకసారి పోచమ్మ తల్లి బోనాలు నిర్వహిస్తామని,కోళ్లు,కొబ్బరికాయలతో,పసుపు కుంకుమ,నైవేద్యం, పెట్టి అమ్మవారిని దీవించమనివర్షాలు సమృద్ధిగా కురిసి, పాడి పంటలతో, ప్రజలు,సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకుంటున్నామని గ్రామ ప్రజలు అన్నారు.పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల సమావేశం

- బిజెపి మండల అధ్యక్షుడు మెర్గు అంజాగౌడ్

**ముస్తాబాద్ మార్చి 26(ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు మెరుగు అంజాగౌడ్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేరుకే కేటీఆర్ సేన,చేసేవన్ని రియల్ ఎస్టేట్ దందాలు అని అస్సలు కేటీఆర్ పేరు మీద సైన్యం,సేన,అనే టీమ్ లు ఎవి లేవు అలాంటి వాటితో నాకు సంబధం లేదు అని స్వయంగా కేటీఆర్ గతంలో ప్రకటించారు.అయిన ఒకప్పుడు కేకే సేన ఇప్పుడు కేటీఆర్ సేన పేరుతో కొందరు గుర్తింపు లేని వ్యక్తులు చలామణి అవుతున్నారు. వారి వ్యక్తిగత సంపాదన,దందాలు అప్పుడేమో కేటీఆర్ దిష్టి బొమ్మను ను గాడిద మీద ఊరేగింపు చేసి రాక్షసుడు అన్నావ్,ఈ రోజు ఆ రాక్షసుడు దేవుడు ఎలా అయ్యాడు అని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ప్రశ్నించారు.మీకు మీ పార్టీ బి ఆర్ఎస్ లేదా టిఆర్ఎస్ అని చెప్పుకొని తిరిగే దమ్ము లేక ఇలా సేన ల పేరిట పబ్లిసిటీ కోసం,వెకిలి చేష్టలు చేస్తే అన్నీ రాజకీయ పార్టీలు మీ యొక్క వ్యవహార శైలిని గమనిస్తున్నాయి. దమ్ముంటే కేటీఆర్ సేన నిజమే అని కేటీఆర్ అంగికరిస్తడా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మీస సంజీవ్,మండల ప్రధాన కార్యదర్శులు సౌల్ల క్రాంతి కుమార్,బాధ నరేష్,చిట్నేని శ్రీనివాస రావు,మేంగని మహేందర్,గుండవెని తిరుపతి లు పాల్గొన్నారు.



# మృతిని కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా చెక్కు పంపిణీ

- గాయత్రి బ్యాంక్ సేవలు అభినందనీయం
- మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న -సదానందం

**జమ్మికుంట, మార్చి 26,(ప్రజాజ్యోతి):** జమ్మికుంట మండలంలోని బిజిగిరిషరీఫ్ గ్రామానికి చెందిన ముడుతనపెల్లి రాజు ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందగా జమ్మికుంట పట్టణంలోని గాయత్రి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లో మృతుడు ఖాతాదారుడు కాగా తల్లి ముడుతనపెల్లి సుశీల కు 1లక్ష రూపాయల చెక్కును జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న– సదానందం తో కలిసి బ్రాంచి మేనేజర్ ఒద్దుల మహేంధర్, సీనియర్ ఆఫీసర్ పొల్లు ప్రవీణ్ కుమార్ చేతులమీదుగా అందజేశారు.మృతుడికి ది గాయత్రి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు యందు గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాపై గల ప్రమాదబీమా సౌకర్యం ద్వారా అతని అందించినట్లు తెలిపారు.వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న– సదానందం మాట్లాడుతూ గాయత్రి బ్యాంక్ ఖాతాదారులకు బ్యాంకు సేవలతోపాటు, కనీస డిపాజిట్ తోనే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పేద, మధ్య తరగతి వినియోగదారులకు ప్రమాద బీమా కల్పిస్తున్న బ్యాంకు సిబ్బంది పట్ల హర్షం వ్యక్తం చేశారు. గాయత్రి బ్యాంకు వినియోగదారుల ఆర్థిక ప్రగతికి సహకారం అందిస్తుందని, 24 గంటల ఏటీఎంలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా ప్రజల అవసరాలు తక్షణమే తీరుస్తుందని అభినందించారు .అనంతరం బ్రాంచ్ మేనేజర్ ఒద్దుల మహేందర్ మాట్లాడుతూ వినియోగదారులకు తక్కువ వడ్డీకే బంగార ఆభరణాలపై గ్రాము కు అత్యధికంగా 5500 రూపాయలతో రుణాలు అందిస్తున్నామని, రైతులకు వ్యవసాయ రుణాలు కూడా తక్కువ వడ్డీ రేటుకే అందిస్తున్నామని, జమ్మికుంట పరిసర ప్రాంతాలలో 16 సెంటర్లలో వినియోగదారుల సేవా కేంద్రాలు ఏర్పాటు చేసి పెన్షనర్లకు, ఖాతాదారులకు బ్యాంకింగ్ సేవలు,వినియోగదారుల సేవ కేంద్రం వద్ద తమ లావాదేవీలు నిర్వహించుకోవచ్చు అని, గాయత్రి బ్యాంకులో సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకు కేవలం ఆధార్ కార్డు, పాన్ కార్డ్ తో వచ్చినట్లయితే పాస్ ఫోటోలు జిరాక్స్ లు బ్యాంకు లోనే తీసి సేవింగ్ ఖాతాలు ఓపెన్ చేయబడతాయని, ఈ సదవకాశాన్ని వినియోగదారులు వినియోగించుకోవాలని గాయత్రి బ్యాంకు మేనేజర్ ఒద్దుల మహేందర్ తెలిపారు.



# సోదర భావాన్ని పెంపొందించేందుకు ఇఫ్తార్ విందు దోహదపడుతుంది

- మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మార్చి 26:** సోదర భావాన్ని పెంపొందించేందుకు ఇఫ్తార్ విందు ఎంతో దోహదపడుతుందని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల మసీదులో ముస్లింలకు ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. మాజీ జెడ్పిటిసి లంక సదయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేణ సదయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ సబ్బనిరాజమల్లు మాజీ సర్పంచులు మాదాసి సతీష్ అట్టికం శంకరయ్య గౌడ్ మాదాసి సతీష్ మాజీ ఎంపీటీసీలు మొగి లి సదానందం కొత్తూరి మొండయ్య మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి రహీం ఖాన్ ఎండి మునీర్ గోరేమియా కాంగ్రెస్ నాయకులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# టాస్క్ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

- కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమేష్



**జమ్మికుంట,మార్చి26 (ప్రజాజ్యోతి ):** ఉద్యోగ పోటీ పరీక్షల్లో రాణించేలా కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించే శిక్షణా తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమేష్ కోరారు. కళాశాలలో టాస్క్ – తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్ని పోటీ పరీక్షల్లో ఉపయోగపడే ఆప్టిట్యూడ్ అండ్ రీజనింగ్ అంశాలపై రెండు రోజులు నిర్వహించే శిక్షణా తరగతులను బుధవారం ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆప్టిట్యూడ్ అండ్ రీజనింగ్ శిక్షణా తరగతులు విద్యార్థులు వ్రాసే అన్ని పోటీపరీక్షలకు ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ తరగతులకు టాస్క్ మెంటర్ జె రాజేష్ రెండు రోజులు శిక్షణ ఇవ్వనున్నారని, శిక్షణ తర్వాత పెట్టె అసెస్మెంట్ పరీక్షలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వబడునని తెలిపారు. కళాశాల వైస్–ప్రిన్సిపాల్ డాక్టర్ ఓదెలుకుమార్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ కో ఆర్డికేటర్ ఉమాకిరణ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈనెల 28న శ్రీ వెంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపు



**చిగురుమామిడి మార్చి 26(ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు ఈ నెల 28న శుక్రవారం నిర్వహిస్తు న్నట్లు ఆలయ ఈవో కొండపర్తి రాజకుమార్ తెలి పారు. స్వామి వారి భక్తులు ఉదయం 11గంట లకు నిర్వహించే హుండీ లెక్కింపులో పాల్గొని విజయవంతం చేయాలని వారు తెలిపారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ ను సన్మానించిన నూర్ భాషా సంఘం



**జమ్మికుంట, మార్చి26 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మెన్ పుల్లూరి స్వప్న – సదానందం ను జమ్మికుంట మండల నూరు భాషా సంఘం మండల అధ్యక్షుడు మొహమ్మద్ అలీ భాయ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. నూర్ భాషా సంఘ నాయకులు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఈనెల 31వ తేదీన జరిగే తమ రంజాన్ పండుగ రోజున స్థానిక పాత వ్యవసాయ మార్కెట్ లో నమాజ్ చేసుకొనుటకు పర్మిషన్ కోసం వినతి పత్రం అందజేశారు.. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న – సదానందం కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించి అనుమతి ఇవ్వాల్సిందిగా ఆదేశించారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో నూర్ భాషా సంఘం నాయకులు ఎండి అబ్బాస్, రఫీ, మహమ్మద్ ముజ్జు రఫీ అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సై కి సన్మానం



**చొప్పదండి ,మార్చి 26 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండల నూతన ఎస్సైగా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన సురేందర్ ను జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గజ్జల లక్ష్మణ్ మాదిగ శాలువాతో సత్కరించారు. లక్ష్మణ్ వెంట జిల్లా ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా కన్వీనర్ దీకొండ రాజబాబు మాదిగ ఉన్నారు.

# బెల్ట్ షాపులపై పోలీసుల దాడి





- 40,735 లీటర్ల లిక్కర్ బాటిల్స్ స్వాధీనం

**కరీంనగర్ క్రైం,మార్చి 26, ప్రజాజ్యోతి:** కరీంనగర్ జిల్లా కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పలు ప్రాంతాల్లో ప్రొబేషనరీ ఐపీఎస్ వసుంధర యాదవ్ బుధవారం దాడులు నిర్వహించారు. ఎలగందల్, బావుపేట గ్రామాల్లోని 4 బెల్టుషాపులు సీజ్ చేశారు. నలుగురిపై కేసు నమోదు చేసి వారి నుంచి 40,735 లీటర్ల లిక్కర్ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ హెచ్ ఓ ప్రొబేషనరీ ఐపీఎస్ వసుంధర యాదవ్ తెలిపారు. వీటి విలువ సుమారు 26వేల వరకు ఉంటుందని పేర్కొన్నారు. బెల్ట్ షాపులు నిర్వహి స్తున్న రెడ్డి వేణి మనోహర్, దండు శంకరయ్య, గాలి రాజేష్, బోనాల దశరథం పై కేసులు నమోదు చేసినట్లు ఆమె తెలిపారు.

## చొప్పదండి సింగిల్ విండో సర్వసభ్య సమావేశం

**చొప్పదండి, మార్చి 26 (ప్రజా జ్యోతి):** చొప్పదండి సింగిల్ విండో సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం 11 గంటలకు సంఘ కార్యాలయంలో జరుగుతుందని కార్యదర్శి కళ్ళెం తిరుపతిరెడ్డి తెలిపారు. సంఘం పర్సన్ ఇంచార్జ్ లక్ష్మణాచారి అధ్యక్షతన ఏజెండా అంశాల తీర్మానం జరుగుతుందని చెప్పారు. గత మహాజనసభ తీర్మానం ధ్రువీకరణ, ఆదాయ ,వ్యయాల అంచనా బడ్జెట్ ఆమోదం ఉంటుందని తెలిపారు. సభ్యులు సకాలంలో సమావేశానికి హాజరు కావాలని కోరారు.

## స్టాఫ్ రిపోర్టర్ బి రాజశేఖర్ కు 18 వేలు ఆర్థిక సహాయం అందజేత

**కాల్వ శ్రీరాంపూర్, మార్చి 26, ప్రజాజ్యోతి :** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని చిన్న రాతుపల్లి గ్రామానికి చెందిన బందెల రాజశేఖర్ మనం దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలును కోల్పోయాడు బాధితున్ని ఆయనతో చదువుకున్న విద్యార్థులు బుధవారం రోజున పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు ఆర్థిక సహాయంగా 18 వేల రూపాయలను అందజేశారు ఈ కార్యక్రమంలో పెద్దవేన రాజు జాలిగాం రమేష్తనుగుల నవీన్నాగుల మల్యాల కిషన్ ఎండి అహ్మద్ పాషా కోట లింగమూర్తి తదితరులు ఉన్నారు.



## ధర్మారం ప్రభుత్వ పాఠశాలకు ఫర్నిచర్ వితరణ



**జమ్మికుంట, మార్చి 26 (ప్రజాజ్యోతి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం ప్రాథమికోన్నత పాఠశాల కు అడ్వాంట సీడు ఆర్గనైజర్ ఎల్లంకి తిరుపతిరావు ఆధ్వర్యంలో బీరువా, 5 కుర్చీలు, 2 టేబుల్ల లతో పాటు విద్యార్థులకు పెన్నులు, నోటుబుక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుపతి మాట్లాడుతూ అడ్వాంట సీడు సంస్థ యాజమాన్యం రానున్న రోజుల్లో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులకు అండగా ఉండాలని ఫర్నిచర్ అందించిన సీడ్ సంస్థకు ధన్యవాదాలు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో టీపీఎం అంజిబాబు, సూపర్వైజర్ రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ పోలు వెంకటేష్,సీడ్ కంపెనీ ఆర్పియం బొడిగె నాగరాజు,మాజీ ప్రజాప్రతినిధులు బొంగోని వీరన్న, మారపల్లి బిక్షపతి, సుధాకర్ రెడ్డి, చేనేత సంఘం చైర్మన్ పెండెం సర్వేషం, పాఠశాల విద్యా కమిటీ మాజీ చైర్మన్ బుర్ర సంపత్ తదితరులు పాల్గొన్నారు...

## ఈనెల 28న చిగురుమామిడి సింగిల్ విండో సర్వసభ్య సమావేశం

- రైతులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలన్న చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి..



**చిగురుమామిడి, మార్చి 26 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి సింగిల్ విండో సర్వసభ్య సమావేశం ఈనెల 28న శుక్రవారం ఉదయం 11గంటలకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణంలో నిర్వహిస్తు న్నట్లు సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకట రమణారెడ్డి బుధవారం తెలిపారు. పాలకవర్గ సభ్యులు, రైతులు పెద్ద ఎత్తున హాజరై సర్వ సభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని చైర్మన్ రమణ రెడ్డి, సంఘం సీఈవో కాటం నరసయ్య తెలిపారు.